
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 12 | జూన్ | 2026 ◆ పేజీలు : 5


# సోనో విజన్ షోరూంలో చోరీ

- కీలక ఆధారాలు, వేలి ముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీమ్
- ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** నగరం లోని ప్రముఖ విక్రయ కేంద్రమైన సోనో విజన్ షోరూమ్ లో అర్ధరాత్రి దాటిన

మిగతా 2 లో...



- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్ లో ఉన్న

మిగతా 2 లో...

# కళాశాల బలోపేతం కోసం ప్రతి ఒక్కరు శ్రమించాలి



- ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి కే రవిబాబు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ

**బోనకల్, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ కళాశాలల బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి కే రవిబాబు అన్నారు.మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. కళాశాల రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో జరుగుతున్న అడ్మిషన్ల గురించి ఆరా తీశారు. కళాశాలలో అడ్మిషన్లను పెంచడం కొరకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వం అందించే వివిధ సదుపాయాలను గ్రామాలలో ప్రచా రం చేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో జరుగుతున్న మైనర్ రిపేర్లను పరిశీలించారు. అనంతరం కళాశాలలో చదువుతు న్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. కళాశాలకు కావలసిన సౌకర్యాలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల బలోపేతం కోసం ప్రతి ఒక్కరు శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టెన్త్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారం

**కారేపల్లి, జూన్ 11, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం మాణిక్యారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన (2025- 26) పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించిన విద్యార్థులు భూక్యా మధుమతి, ఆంగోత్ శృతిక, సెకండ్ క్లాస్ మార్కులు సాధించిన డి. శంకర్ లను గురువారం ఖమ్మం లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు తాండ్ర రాంప్రసాద్ రావు విద్యార్థులకు శాలువాలు కప్పి షీల్డ్లు అందించి సన్మానించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు



భూక్యా రాంబాబు, ఆంగోత్ శోభన్ ,డి. కనకమ్మలను సైతం సన్మానించారు. ఈ సందర్భంగా తాండ్ర రాం ప్రసాద్ రావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి అల్లిక రామకృష్ణ, సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లైంగికదాడికి గురైన మైనర్ బాలికను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి తుమ్మల చలించిపోయారు.నిమ్స్ డైరెక్టర్ రాహుల్ తో తుమ్మల మాట్లాడారు.బాలికకు అందుతున్న వైద్య చికిత్సల వివరాలను తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని ఎటువంటి పరిస్థితి ఎదురైనా ముందు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ డైరెక్టర్ కు సూచించారు.బాలిక తల్లిదండ్రులతో తుమ్మల మాట్లాడి ధైర్యం చెప్పారు తాను అండగా ఉంటానని ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల సహాయం అందిస్తానని తెలిపారు.



ఐసిడిఎస్ అధికారులతో మాట్లాడిన తుమ్మల బాలికతో పాటు బాలిక తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ అధికారులకు తెలిపారు.

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు.సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టులతో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనాలు అందిస్తామని చెప్పారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల విడుదల వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రాజెక్టుల పూర్తి దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.సీతారామ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా భవిష్యత్తును మార్చే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందని, పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు పాత ఆయకట్టును స్థిరీకరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.రైతు సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి, సాగునీటి విస్తరణే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రధాన లక్ష్యాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం అవసరమైన ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## సోనో విజన్ షోరూంలో చోరీ

(మొదటి పేజీ తరువాయి...)

తర్వాత చోరీ జరిగింది.సమాచారం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.గుర్తుతెలియని దుండగులు షాపు తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి, స్టాక్ రూమ్ లో భద్రపరిచిన విలువైన అధునాతన మొబైల్ ఫోన్లు చోరీ జరిగినట్లు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలు,ఇతర కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. షాపు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## కళ్యాణపు వెంకటేశ్వరరావుకు పిడమర్తి రవి మర్యాదపూర్వక భేటీ



**కల్లూరు, జూన్ 11 : ప్రజాజ్యోతి** పడమర లోకారానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్యాణపు వెంకటేశ్వరరావు స్వగృహాలో పిడమర్తి రవి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం ఆయన నివాసానికి చేరుకున్న పిడమర్తి రవి వెంట పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా కళ్యాణపు వెంకటేశ్వరరావును శాలువాతో సత్కరించి, కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు అవసరమని పిడమర్తి రవి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య కొద్దిసేపు చర్చ జరిగినట్లు సమాచారం. పార్టీలో సీనియర్లకు తగిన గౌరవం ఇవ్వడం ఆనవాయితీ అని, అందులో భాగంగానే ఈ భేటీ జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ఎరక రెడ్డి వెంకట్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తగ్గిన రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ

- **అనందంలో రైతన్నలు**




**వేంసూర్ జూన్ 11 ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా వేంసూర్ మండల పరిధిలోని అమ్మపాలెం రెవెన్యూ పరిధిలో రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల కాంతారెడ్డి, అమ్మపాలెం గ్రామ సర్పంచ్ పెద్దగౌండ్ల ప్రసన్న ధర్మారావు కృతజ్ఞతలు తెలిపారు.అమ్మపాలెం రెవెన్యూ పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతుల 80 ఎకరాల భూములకు రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ గతంలో పొరపాటున రూ.35 లక్షలుగా నమోదైంది. దీంతో రైతులు తమ భూములను విక్రయించే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎకరానికి సుమారు రూ.4 లక్షల వరకు స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యను రైతులు, స్థానిక నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. వారి కృషి ఫలితంగా రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించబడటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులకు న్యాయం జరిగేలా కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లకు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎస్సై ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బోనకల్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోనకల్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మాచినేని రవి ని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, మా యొక్క సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. ఎస్ఐ మాచినేని రవి మాట్లాడుతూ.. బోనకల్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. ప్రజలు 24 గంటలు ఎలాంటి సమస్య ఉన్నా తమను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. ఎస్సై ను కలిసిన వారిలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు , రావినూతల గ్రామ సర్పంచ్ భుక్య భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం

- **నూతన జిల్లా ఉపాధ్యక్షుడు తన్నీరు కృష్ణారావు**



**కల్లూరు, జూన్ 11: ప్రజా జ్యోతి** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 25వ జిల్లా మహాసభ ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ మహాసభలో తన్నీరు క్రిష్ణార్జునరావు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. భూ పంపిణీ ప్రభుత్వ భూములను గుర్తించి అర్హుల పేదలకు పంపిణీ చేయాలి కూలి రేట్లు పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీల వేతనాలు పెంచాలి. ఈ డిమాండ్ల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని క్రిష్ణార్జునరావు తెలిపారు. పేదల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కల్లూరు జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాల పండగ




**కల్లూరు, జూన్ 11 : ప్రజా జ్యోతి** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాలను గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి సీతాచంద్రరావు హాజరై ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వేముల శేఖర్ సమక్షంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్‌సిఓ పుల్లన్న , కల్లూరు మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి , 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు , మరియు కాంగ్రెస్ నాయకులు శీలం కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో యువకుడు ఆత్మహత్యాయత్నం



**బోనకల్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** తాగిన మైకంలో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని రావినూతల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరు ప్రసాద్ (29) అనే యువకుడు తాగిన మైకంలో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. స్థానికులు వెంటనే 108 కీ సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కోట భానుసహాన్,తోటపల్లి రాజేష్ పూర్వ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బీఎల్ వో లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- **స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం**



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజాజ్యోతి:** బీఎల్ వోలు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సదానందం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్ వోలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ఎస్.ఐ.ఆర్. ఓటరు జాబితా ప్రత్యేక కార్యక్రమం అన్నారు. ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయటం, డూప్లికేట్ పేర్ల ను తొలిగించటం, మరణించిన వారి పేర్లు ను తొలిగించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో చేర్చాలని . సూచించారు. ఈ నెల 15 నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి జూలై 26 వరకు బీఎల్ వో లుఇంటింటా సర్వే చేపట్టాలని సూచించారు. ప్రతీ బీఎల్ వో లు గ్రామ సభలో సర్ కార్యక్రమం గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, డిప్యూటీ తహాశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూధనరావు. బీఎల్ వో లు పాల్గొన్నారు.

# 42 వ రోజు కొనసాగిన మజ్జిగ పంపిణీ విజయవంతం





- **ఆర్యవైశ్య సంఘ సభ్యులను అభినందించిన పలువురు ప్రముఖులు**

**బోనకల్, జూన్ 11(ప్రజా జ్యోతి):** బోనకల్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం 42వ రోజుతో విజయవంతంగా ముగిసింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మే 1వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, కార్మికులు, ప్రజలకు చల్లని మజ్జిగ అందించి దాహార్తిని తీర్చారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, సంఘ సభ్యులు, స్వచ్ఛంద సేవకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 42 రోజుల పాటు నిరంతరంగా మంచినీటి పంపిణీ చేపట్టిన కొణతాలపల్లి నాగేశ్వరరావు – కృష్ణవేణి దంపతులను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజలు, దాతలు విశేషంగా స్పందించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ప్రతి దాత సేవాభావాన్ని కొనియాడారు.అనంతరం ఈ మహోత్తర కార్యక్రమాన్ని ముందుండి నడిపించి విజయవంతం చేసిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావును సంఘ నాయకులు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మజ్జిగ పంపిణీ చివరి రోజు బానోతు గణేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మజ్జిగ ఖర్చులు అందజేశారు.

**మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయం: పొన్నం వెంకటేశ్వరరావు**

బోనకల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు , మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ప్రతిరోజూ ప్రయాణికులు, కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలకు ఉచితంగా మజ్జిగ అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమానికి సహకరించడం హర్షణీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు పరస్పర సహకార భావనను బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, దాతలు, స్వచ్ఛంద సేవకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.వక్తలు మాట్లాడుతూ, ప్రజల కోసం చేపట్టిన ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్య సంఘం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, దాతలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో మెరిసిన మడుపల్లి మాణిక్యం

- **నల్లబోతుల రమ్య**
- **468/470 మార్కులతో స్టేట్ రెండవ ర్యాంక్**



**మధిర ప్రజా జ్యోతి** గురువారం వెలువడిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో పీఎం శ్రీ మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి పూర్వ విద్యార్థిని నల్లబోతుల రమ్య 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు కైవసం చేసుకుని మడుపల్లి ఖ్యాతిని ఇనుమడింపజేసింది.మడుపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల ఆంజనేయులు, భవాని, ల కుమార్తె అయిన నల్లబోతుల రమ్య ప్రాథమిక ఉన్నత విద్య అంతయు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఖమ్మంలోని ఎస్సార్ కాలేజలో ఎంపీసీ చదువుతూ, ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి 468 / 470 మార్కులు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించి , మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు,కుమారి సమున్నత, అసమాన ఖ్యాతిని అందించిన నల్లబోతుల రమ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఇదే స్ఫూర్తితో ఇంటర్ రెండవ సంవత్సరం కూడా మంచి ఫలితాలు తీసుకురావాలని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, బి జ్ఞానేశ్వర చారి, కే ఆదాం, పి కిషోర్, ఎస్ సంధ్యాలక్ష్మి , శైలజ ,ఎస్ శ్రీదేవి ,టీ జ్యోతిర్మయి, బివిబిఎన్ఎం శర్మ, రామచంద్రరావు, కృష్ణమూర్తి తదితరులు, గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

# షటిల్ బ్యాడ్మింటన్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ కోర్సు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, కోచ్ దోర్నాల సునీల్ ఇంచార్జ్ వై.చిన్నితో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. సమ్మర్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించిన కోచ్ దోర్నాల సునీల్‌ను అభినందించారు.కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# పాలేరు,ఖమ్మం నియోజక వర్గాల బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా తరగతులు

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ,నగర కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటి ల అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరి లు ఒక ప్రకటనలో మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 12.00 గంటలకు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా తరగతులు నాయుడుపేట పి వి ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ లో నిర్వహిస్తున్నామని పత్రికా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ లు హాజరగుదురు కావున పాలేరు నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్లు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు.అదేవిధంగా నేడు 02.00 గంటలకు ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణా తరగతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నందు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుమ్మల యుగంధర్ పాల్గొంటారని పత్రికా ముఖంగా తెలిపారు.కావున ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్లు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని పత్రికాముఖంగా కోరిన నూతి సత్యనారాయణ గౌడ్,నాగండ్ల దీపక్ చౌదరితదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాను పకడ్బందీగా తయారు చేయాలి

- **బోనకల్ తహసిల్దార్ చల్లూరి సుధాకర్**
- **ఓటర్ జాబితా పై అధికారులకు శిక్షణ కార్యక్రమం**





**బోనకల్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** ఓటల్ జాబితాను పకడ్బందీగా తయారు చేయాలని బోనకల్ తహసిల్దార్ చల్లూరి సుధాకర్ అన్నారు. తెలంగాణ ఎన్నికల సంఘం, ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి ఆదేశానుసారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు గురువారం తాహసిల్దార్ చల్లూరి సుధాకర్ రావు అధికారులకు పరిశుద్ధ ఓటర్ జాబితాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 15 నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం లో పరిశుద్ధ ఓటర్ జాబితా ఎలా సిద్ధం చేయాలో శిక్షణ ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ... ఓటర్ జాబితా లో ఉన్న అవకతవకలను సరిచేసిఓటర్ జాబితాలో చనిపోయిన వారు, వివాహమై వెళ్లిపోయిన వారు ఓటర్ జాబితా నుండి ఎన్నికల సంఘం ఆదేశాలు లోబడి తొలగించాలని అధికారులకు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అజ్మీర లక్ష్మణ్, గిర్దావర్ (2) మైథిలి , సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎస్ఓ నజీర్ హాజరైనారు.

# పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీవో



**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం, బిక్య తండా మండల ప్రాథమిక పాఠశాలను గురువారం సింగరేణి మండల ఇన్చార్జి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా తాగునీరును పరిశీలించారు. మరుగుదొడ్లు, విద్యుత్ సప్లై ఎలా ఉన్నది, ఫ్యాన్లు, లైట్లు ఏ విధంగా పనిచేస్తున్నాయి అని పాఠశాల సిబ్బందిని అడిగి స్వయంగా పరిశీలించారు. లోటుపాట్లను గమనించి వెంటనే రిపేర్లు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడిని ఖండిస్తూ తెలుగు మహిళల నిరసన ర్యాలీ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం రాపర్తినగర్ ప్రాంతంలో 12ఏళ్ల మైనర్ బాలిక పై లైంగిక దాడి ఆపై హత్యాయత్నం చేసిన ఉన్మాది గౌస్ పాషాని చట్టపరంగా శిక్షించాలని కోరుతూ,బాదితురాలికి న్యాయం చేకూరేలా ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆకాంక్షిస్తూ తెలుగు మహిళ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు, ముందుగా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుంచి తెలుగుమహిళల ఆధ్వర్యంలో ప్లకాడు పట్టుకుని పాదయాత్రగా ఉన్మాదిని వెంటనే కఠినంగా శిక్షించాలని వి వాంట్ జస్టిస్ అంటూ ఎన్టీఆర్ సర్కిల్ లో రాస్తారోకో చేసి శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్ళు రాచకొండ పావని,కామ అనిత, రంగిశెట్టి మంగమ్మ, తాడిశెట్టి స్వాతి, సౌలం లావణ్య, కూరపాటి సంధ్య, వీరితోపాటు టిడిపి జిల్లా నాయకులు హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, నున్నా నవీన్, కూచిపూడి జై, చింతనిప్పు నాగేశ్వరరావు,నల్లమల రంజిత్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- సర్పంచ్ హేమలత.




**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి చదువుకుంటేనే ప్రభుత్వ సంక్షేపం పథకాలు అందుతాయని పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత అన్నారు, బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పోలంపల్లి గ్రామపంచాయతీలో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను కలిసి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేపించాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలలో జూన్ నెల స్కూల్ ఓపెనింగ్ నుండి విద్యార్థులకు అల్పాహార పథకము, ఉచిత పుస్తకాలు, బట్టలు అందించబడతాయి. ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం లేదు, ప్రభుత్వ పాఠశాలలో విద్యావంతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారు, అదే ప్రైవేటు పాఠశాలల్లో అయితే ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థి అదే పాఠశాలో అర్హత లేకున్నా ఉపాధ్యాయలుగా పనిచేస్తుంటారు. విద్యా బోధన సరిగా ఉండదు పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుంది అందుకే ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలనే చదివించాలని 1 పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- భూక్య శివ నాయక్



**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష ఘటనను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు భూక్య శివ నాయక్ గురువారం ఒక ప్రకటనలో ఖండించారు.చిన్నారి జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసిన ఇటువంటి దారుణాలకు నాగరిక సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడుని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. బాధిత బాలికకు మెరుగైన వైద్యం, పూర్తి భద్రతతో పాటు న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శివా నాయక్ పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి

- వినతి పత్రాలు స్వీకరణ
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి స్వయంగా వినతి పత్రాలు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత దరఖాస్తులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ల సౌజన్యం తో అధికారులకు విన్నవించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,మలీదు హైమావతి,కిలారు అనిల్,కల్వకుంట్ల గోపాల్,ముక్రంఅలీ ఖాన్, కొట్టే రాజశేఖర్,దేవత్ శంకర్ నాయక్,యాసబోయిన శ్రీశైలం,నాగటి చంద్రశేఖర్,చింతమల్ల రవి, నర్రా భద్రకాళి, ఆజ్గర్ ,పువ్వాడ పార్థసారథి,వెంకట్రావు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ ప్రవీణ్



**కారేపల్లి,జూన్ 11, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ గురువారం పరిశీలించారు. పనుల నాణ్యత, కూలీల హాజరు, పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పనులు ఎంతో దోహదపడతాయని, కూలీలు విధిగా పనులకు హాజరై ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి ఈ టి గూగులోత్ వసంత్, మేట్ అజ్మీరా సురేష్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## సింగరేణికి హెల్త్ సబ్ సెంటర్ మంజూరుకు ఎమ్మెల్యేకి వినతి

- స్పందించినఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు సర్పంచ్ టోనీ కృతజ్ఞతలు



**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:**సింగరేణి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గ్రామంలో ప్రత్యేక హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి గురువారం సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ, సింగరేణి గ్రామంలో ప్రత్యేక సబ్ సెంటర్ భవనం లేకపోవడంతో ప్రజలు ప్రాథమిక వైద్య సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి, సింగరేణికి హెల్త్ సబ్ సెంటర్ అవసరాన్ని గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు (డిఎంహెచ్వో) ప్రతిపాదనలు పంపించడం హర్షణీయమన్నారు.సింగరేణి గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను అర్థం చేసుకుని ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సర్పంచ్ టోనీ పేర్కొన్నారు.

## సిలివేరు వెంకన్నకు నివాళులు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ 30వ వార్డు పరిధిలోని మదర్ తెరెస్సా కాలనీలో గురువారం నిర్వహించిన సిలివేరు వెంకన్న దశదిన కర్మ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించిన సురేష్ నాయక్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచారి, కాలనీ వాసులు ఇమ్మాన్యేల్, మల్లేష్, రమేష్, ఏసుబాబు తదితరులు పాల్గొని వెంకన్న సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## నూతన ఎస్సై కు బిఆర్ఎస్ నాయకులు సన్మానం




**బోనకల్, జూన్ 11(ప్రజా జ్యోతి):** బోనకల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సెగా బాధ్యతలు స్వీకరించిన మాచినేని రవిని బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పోలీసు–ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరారు.నూతన ఎస్సె మాచినేని రవి మాట్లాడుతూ... చట్ట పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, పారప్రసాద్ , బంధం నాగేశ్వరరావు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీను, నాగరాజు , ఇటుకల శ్రీను, ఉద్దండూ, గ్రామ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల జన్మదిన వేడుకలు

- మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభినందనలు శుభ కాంక్షలు...
- అందరి ఆశీస్సులకు, అభిమానానికి ఋణ పడి ఉంటా.... రావెళ్ళ



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ముటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మిత్ర మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావుతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రచారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న నాయకుడిగా కృష్ణారావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. మండలంలో వివిధ ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా కార్యక్రమాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా రావెళ్ల కృష్ణారావు ఎదిగారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయని అభిప్రాయపడ్డారు.భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలిగి మరెన్నో జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవడంతో పాటు రాజకీయ, సామాజిక రంగాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మిత్రులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మిత్రుల సహకారం, పార్టీ నాయకత్వ ప్రోత్సాహంతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు , కడియాల నరేష్, సీనియర్ జర్నలిస్టులు, అత్తులూరి హనుమంతరావు, పోలంపల్లి నాగేశ్వరావు గొలుసు ఆంజనేయులు,పి ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, రామచంద్ర రావు, పెంటమల్ల కోటయ్య, మిత్రులు, ఏపూరి హరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలి

- తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని పేర్కోన్నారు. మంత్రి . శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో అనేక మంది లబ్దిదారులకు చెక్కులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రతీ ఇంటికి తెలిసేలా క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో తిరుగులేని శక్తిగా ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, సర్పంచ్ లు బోయిన వేణు, ధీరావత్ ఆశోకరాణి, నాయకులు జెర్రిపోతుల అంజని, పసుపులేటి శ్రీలత, రాయపూడి నవీన్, వెంకన్న, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపి

- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ బీజేపీ పనే
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకురి నాగరాజు





**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి :** బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆరోపించారు. గురువారం నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి పన్నిన కుట్రలో భాగమే ఈ తిరస్కరణ అని ఆయన ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ లాంటి నాయకులు రాజ్యసభ లో ఉంటే బిజెపి కుట్రలు సాగవనే ఆమే నామినేష ను తిరస్కరించారని ఆయన ఆరోపించారు. నామినేషన్ను తిరస్కరించే అధికారం రిటర్నింగ్ అధికారికి ఉందా అని ఆయన ప్రశ్నించారు.. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడమే అని ఆయన అన్నారు. బీజేపీ ఒత్తిడితోనే ఎన్నికల సంఘం మీనాక్షి నటరాజన్ నామినేషన్ను తిరస్కరించారని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండు జానయ్య నెలకొండపల్లి మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పొట్ట పంజర రవి పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గట్టికొండ విజయ్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు మహేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి కొనుగోళ్లను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి** మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్లో గురువారం మిర్చి కొనుగోలను మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మార్కెట్ను రెగ్యులర్ మార్కెట్ యాడ్ గా మార్చుటకు ఇప్పటికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చి ఉన్నారు.. భవిష్యత్తులో ఈ యార్డ్ లో రైతులు పండించిన పంట నిరంతర క్రయవిక్రయాలు జరుగుతాయి.మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ మార్కెట్ గా అనుమతించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మధిర నియోజకవర్గ రైతులు పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.మొదటి రోజు కొనుగోళ్ళలో అత్యధికంగా బి, రవి కుమార్ అనే రైతు తేజ రకం మిర్చి 18 బస్తాలు క్రిష్ణా అనే ట్రేడర్ 22.000 రూ /ల రేటుకు దక్కించుకున్నారు.జిల్లాలోని మధిర వ్యవసాయ మార్కెట్ లో అత్యధిక ధర 22.000 రూ, లు జెండా పాట పలికింది.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్,టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టిబాబు,కోల్డ్ స్టోరేజ్ యజమానులు మందడపు రామకృష్ణ, కళ్యాణపు పుల్లారావు,కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం మరియు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మధిర ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీకుమారి కళ్యాణ్ గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం గురువారం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు ఈ సందర్భంగా వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న కళ్యాణ్ లక్ష్మి కుమారి గార్లకు అభినందనలు తెలియజేస్తూ.. అన్నదానం నిర్వహించిన వారి కుమార్తె కుమారుడు రుషిత శ్రీ కి జయ రుషిత్ కు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గేదెలు డీకొని.. సెక్యూరిటీ గార్డుకు తీవ్ర గాయాలు

- పట్టించుకోని మార్కెట్ శాఖ అధికారులు.
- తాను పెట్టిన పెట్టుబడైనా...ఇవ్వాలని వేడుకోలు



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి :** విధుల లో ఉండగా...ఓ వాహనం చెకోపోస్టు వద్ద వాహనం ఆగకుండా వెళ్తుండటంతో బైక్ పై వెంబడించారు... గేదెలు డీకొని వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డు మారగాని వీరబాబు కు తీవ్ర గాయాలైయ్యాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని... కనీసం తాను పెట్టిన పెట్టుబడైనా అందించాలని వేడుకుంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం పరిధిలోని పైనంపల్లి వద్ద చెకోపోస్టు లో సెక్యూరిటీ గార్డు గా విధులు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం చెకోపోస్టు వద్ద విధులు నిర్వహిస్తుండుగా... రాత్రి సమయంలో ఓ వాహనం పై అనుమానం రావటంతో బైక్ పై వెంబడిస్తుండుగా... గేదెలు తగిలి రోడ్డు పై పడ్డారు. దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. ప్రస్తుతం ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కాగా నేటి వరకు సంబంధిత శాఖ అధికారులు కనీసం పరామర్శించలేదని...ఏం జరిగిందని కూడ ఆడగలేదని...బాధితుడు వాపోయాడు. చెకోపోస్టు నిర్మాణం కొరకు రూ.1.50 లక్షలను అందినకాడికల్లా అప్పులు చేసి. టోల్ గేట్ వద్ద నిర్మించారు. కనీసం ఆ బిల్లులు కూడ ఇవ్వలేదని వాపోయారు. తెచ్చిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ ని తాను సొంతంగా కడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే చెకోపోస్టు నుంచి టార్గెట్ కు మించి దాదాపులక్షల ఆదాయం ను సమకూర్చారు. కాగా ప్రమాద సమయంలో కూడ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని..అదే విధంగా వేతనాలు అందించాలని కోరారు. ఈ విషయం పై మార్కెట్ కమిటి అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.